క్లుప్తంగా

నేడు చెక్కుల పంపిణీ

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి, హనుమకొండ, ఐనవోలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ చల్లా ప్రసాద్ తెలిపారు. హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో ఉదయం ప్రారంభం కానున్న కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

ధనుర్మాసోత్సవ పూజలు



కాజీపేట: ధనుర్మాసోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి కాలనీ పద్మావతి, గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు సోమవారం మంగళ హారతులతో పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి రఘురామాచార్యుల ఆధ్వర్యంలో అలివేలు మంగ సమేతుడైన స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంజాల అశోక్‌కుమార్ గౌడ్, మేజర్ వడ్డెపల్లి నరేందర్‌తో పాటు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆటో - కారు ఢీ

మామునూరు: ఆటోను కారు ఢీకొట్టడంతో ఆటోలోని ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. కారులోని బెలూన్లు తెరుచుకోవడంతో అందులోని వారు క్షేమంగా బయటపడ్డారు. ఈ సంఘటన వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో సోమవారం సాయంత్రం జరిగింది.

మహిళలకు చీరల పంపిణీ

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ 53వ డివిజన్ లష్కర్‌సింగారం గ్రామానికి చెందిన పీపుల్స్ వెల్ఫేర్ ఫౌండేషన్ (ఎన్జీఓ) వ్యవస్థాపక అధ్యక్షుడు రేణికుంట్ల ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా రూ.లక్ష విలువైన చీరలను 400 మంది మహిళలకు సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్జీఓ సభ్యులు, డివిజన్ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ



వరంగల్: నగరంలోని 14వ డివిజన్ ఎస్సార్ నగర్‌లో మచ్చర్ల రజిత - స్టాలిన్ గురుస్వామి, కన్నె స్వామి చరణ్‌తేజ్ ఆధ్వర్యంలో 18 కలశాలతో సోమవారం మహా పడిపూజ నిర్వహించారు. అల్లంనందా గురుస్వామి, రాచర్ల అయ్యగార్లతో నిర్వహించిన మహా పడిపూజలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, సారయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నర్సింహ, గురుస్వాములు కేతిరి రాజశేఖర్, కృష్ణ, పసలాది చంద్రం, వెంకన్న, కత్తిస్వామి పసులాది మల్లయ్య, గంద్రతి భాస్కర్, అంబాల సత్యం, సమ్మక్క, సరోజన, సీతారామస్వామి, భక్తులు పాల్గొన్నారు.


మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు

మడికొండ: కాజీపేట మండలం మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఉదయం ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా నాగరాజు విజయం సాధించిన సందర్భగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వసుకల శంకర్, కాజీపేట మండల అధ్యక్షుడు తొట్ల రాజుయాదవ్, బిల్ల రవీందర్, గుర్రం అమర్‌నాథ్, జ్యోతి, కొప్పుల నవీన్‌యాదవ్, నీలం రజిని వేణుయాదవ్, నాగరాజు, శివ, బాబు, కృష్ణ, గద్ద రాజు, యాదవరెడ్డి, బషీర్, సంతోష్‌రెడ్డి, చంద్రమౌళి, రాజేందర్, కుమారస్వామి, సాయిలు, రమేష్ పాల్గొన్నారు.

మొక్కు చెల్లింపు

కాశిబుగ్గ: వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా కొండా సురేఖ గెలిచి మంత్రి పదవి చేపట్టడంపై కొండా యువసేన అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్ సోమవారం మొక్కు తీర్చుకున్నారు. ఈమేరకు తిరుపతిలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు.

రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా సంపత్‌రావు



ఖిలా వరంగల్: వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా ఫోర్ట్ రోడ్డు ఏకశిలనగర్‌కు చెందిన సంఘం రాష్ట్ర కార్యదర్శి బోయినపల్లి సంపత్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు వరంగల్‌లో మాజీ అధ్యక్షుడు గజ్జి గోవర్ధన్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో 87మంది రేషన్ డీలర్లు సంపత్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రేషన్ డీలర్ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం



ఖిలా వరంగల్: తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు



కాజీపేట: కల్యాణం జరిపిస్తున్న వినయ్‌భాస్కర్



కాశిబుగ్గ: కాశీ విశ్వేశ్వరాలయంలో పూజలు

ఖిలా వరంగల్: ఉర్సు సుభాష్‌నగర్‌లోని శ్రీవల్లీ, దేవసేన - సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీరామశర్మ, ఆలయ నిర్వహణాధికారి ఆర్.కమల, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ తోట నర్సయ్య లింగం ఆధ్వర్యంలో కల్యాణ ఘట్టాన్ని సోమవారం కనులపండువగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ, స్వామి, ఇంతేజార్‌గంజ్ సీఐ ముస్క శ్రీనివాస్ సతీసమేతంగా హాజరై కల్యాణాన్ని తిలకించి, స్వామివారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నాగమయ్య అయ్యప్పస్వామి కుటీరం గురుస్వామి బత్తిని సుభాష్‌గౌడ్, ఈఓ కమల, ధర్మకర్తల ఆధ్వర్యంలో మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

61వ డివిజన్‌లో..

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ వడ్డెపల్లి ట్యాంక్ బండ్ ఆవరణలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ బోళ్ల కుమారస్వామి, వాణి దంపతుల చేతుల మీదుగా పండితులు వివాహ వేడుకలను జరిపించారు. బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్.. దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు చేసి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. సిద్ధార్థనగర్, ప్రశాంత్‌నగర్, ఆర్ఈసీ తండా, ఫాతిమానగర్‌కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై వివాహ వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎలకంటి రాములు, సంకు నర్సింగరావు, నాయకుడు మర్యాల కృష్ణతో పాటు పట్టణ పెద్దలు పూజలో పాల్గొన్నారు.



మెట్టుగుట్టపై పూజలు చేస్తున్న భక్తులు

కాశిబుగ్గలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి

కాశిబుగ్గ: సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామికి ఉదయం 108 కలశాలలో అభిషేకం చేశారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, అర్చకులు గుండేటి రజనీకుమార్, మార్త సందీప్, కల్యాణ్, మోహన్, రాజేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ ఓసిటీలో..

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని సోమవారం కనులపండువగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్‌బాబు, ఏకాంబ్రం, రాజేష్, రవీందర్, కర్ణాకర్, అర్చకుడు శ్రీకాంతాచారి తదితరులు పాల్గొన్నారు.

మడికొండలోని మెట్టుగుట్టపై..

మడికొండ: సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా మెట్టుగుట్టపై ఉన్న ఆలయంలో సోమవారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యులు, అయ్యప్ప భక్తులు పల్లపు మధు, శ్రీపాల్‌రెడ్డి, బైరి లింగమూర్తి, కుర్ల మోహన్, బేరింగ్ రమేష్‌స్వామి, భక్తులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో..

మడికొండలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సుబ్రహ్మణేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి సుప్రభాత సేవ, గణపతి హోమం చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు పాలు, పన్నీరుతో అభిషేకం చేసి మంగళస్నానం చేయించారు. శివ కేశవాలయం నుంచి వేణుగోపాలస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా ఉత్సవాలను తీసుకొచ్చి కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో గురుస్వాములు దువ్వ శ్రీకాంత్, ఆలయ చైర్మన్ నిగ్గుల సతీష్, కదార్ల నరేందర్, ఉపేంద్రచారి, శ్రీనివాసు, ముచ్చు శివ పాల్గొన్నారు.

వర్క్‌షాప్ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వీసీ, తదితరులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని ఫిజిక్స్ విభాగం, ఇండియన్ అసోసియేషన్ ఫర్ రేడియేషన్ ప్రొటెక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23న బెనిఫిషియల్ ఎఫెక్ట్స్ ఆఫ్ రేడియేషన్ టెక్నాలజీ అండ్ ఇండియన్ న్యూక్లియర్ ఎనర్జీ ప్రోగ్రాం అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈమేరకు సంబంధిత కరపత్రాలను కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావుతో కలిసి నిర్వాహకులు సోమవారం ఆవిష్కరించారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఈనెల 20వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ మంజుల తెలిపారు. ఫిజిక్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ సీజే శ్రీలత, బీఓఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ మంజుల, డాక్టర్ ఈవీ.రావు, డాక్టర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

యోగా.. దినచర్యలో భాగం కావాలి



యోగా సాధన చేస్తున్న విద్యార్థినులు

హన్మకొండ అర్బన్: ప్రతిఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని నేషనల్ యోగా మాస్టర్, ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటరాజయ్య అన్నారు. నగరంలోని వడ్డెపల్లిలోని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమానికి ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని నివారించేందుకు ఒకే మార్గం యోగా, ధ్యానం అని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రాజేశ్వరి, మంగమ్మ, రాధిక, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, అకాడమిక్ కోఆర్డినేటర్ పార్వతి, పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తాం..



మాట్లాడుతున్న డేవిడ్ కొంద్ర, ఏలియా

నయీంనగర్: త్రినగరిలో ఉన్న క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తామని ట్రై సిటీస్ పాస్టర్స్ ఫెల్లోషిప్ చైర్మన్ రెవ.డేవిడ్ కొంద్ర, రెవ.డాక్టర్ బీ.ఏలియా అన్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రైస్తవులకు సేవ చేయడానికి తాము ముందుకు వచ్చామని చెప్పారు. సేవకులకు నెలవారీ వేతనము ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. క్రైస్తవులకు సమాధుల తోట, క్రైస్తవ భవన నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రెవ.విలియమ్, బ్రో బీ.జనార్దన్, అంబాల కుమార్, జన్ను ప్రమోద్ పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐల సేవలు అభినందనీయం

హన్మకొండ: విదేశాల్లో స్థిరపడినప్పటికీ మాతృదేశం, పుట్టినగడ్డపై మమకారంతో ఎన్‌ఆర్‌ఐలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అమెరికా తెలుగు సంఘం (టీటీఏ), జ్యోతిరెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా హనుమకొండ పద్మాక్షికాలనీలో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షలకు పెంచిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జ్యోతిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ దూదిపాల జ్యోతిరెడ్డి, టీటీఏ బాధ్యులు వంశీరెడ్డి, రాధికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బాలయేసుతో క్రైస్తవుల ఊరేగింపు



కాజీపేట: కాజీపేట సెయింట్ జోసఫ్ చర్చికి చెందిన రోమన్ కథోలిక క్రైస్తవులు కాజీపేట పట్టణంలో బాలయేసు ప్రతిమతో సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సెయింట్ జోసఫ్ చర్చి ఆవరణలో విచారణ గురువు ఫాదర్ శ్రావణ్‌రెడ్డి.. మినీ క్రిస్మస్ ఉత్సవాలను ప్రారంభించారు. కథోలిక పెద్దలు, యువత సభ్యులు క్రిస్మస్ తాతా వేషధారణలో పాటలు పాడుతూ డప్పు వాయిద్యాలతో బాలయేసును విశ్వాసుల ఇళ్ల వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించాలి



నాగరాజును సన్మానిస్తున్న సంస్థల సీఈఓలు

మడికొండ: నిరుద్యోగ వ్యవస్థ నిర్మూలనకు ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పిలుపునిచ్చారు. కాజీపేట మండలం మడికొండలోని క్వాడ్రంట్ సాఫ్ట్‌వేర్ సెంటర్‌లో సుమారుగా 35 కంపెనీలు సోమవారం జాబ్‌మేళా నిర్వహించాయి. జాబ్ మేళాను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. అనంతరం క్వాడ్రంట్ టెక్నాలజీ సొల్యూషన్ సీఈఓ వంశీరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఉద్యోగం రానివారు నిరుత్సాహం చెందక మరలా ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొట్ల రాజుయాదవ్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, సయ్యద్ విజయర జాలీ, నాయకులు కుర్ల మోహన్, బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, వేణు, నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

హన్మకొండ అర్బన్: టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును ఆయన స్వగృహంలో యూనియన్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

సెయింట్ గ్యాబ్రియెల్‌లో క్యారెల్స్



కాజీపేట రూరల్: కాజీపేట సెయింట్ గ్యాబ్రియెల్ హైస్కూల్‌లో క్రిస్మస్ క్యారెల్స్ సింగింగ్ కాంపిటేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వరంగల్ ట్రైసిటీలోని పది పాఠశాలల నుంచి విద్యార్థులు, 20 చర్చీల నుంచి క్రైస్తవులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సెయింట్ గ్యాబ్రియెల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని పాలిశెట్టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించడమే ధ్యేయం



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

విద్యారణ్యపురి: విద్యార్థుల్లో విద్యాపరమైన నైపుణ్యాలు పెంపొందించడమే సర్వోదయ మిత్ర మండలి ప్రధాన ధ్యేయం అని ట్రస్టు వ్యవస్థాపకుడు, జీడబ్ల్యూఎంసీ 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ భాస్కర్ అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రభుత్వ మర్కాజీ, కాయంపేట, వడ్డెపెల్లి, సోమిడి ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక, రసాయన శాస్త్రం, జనరల్ నాలెడ్జ్‌లో 100 మార్కులకు సోమవారం టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఏడాది డిసెంబర్‌లో వదాన్య జన సొసైటీ సహకారంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, ట్రస్టు వలంటీర్లు మోడెం రాజేష్, పిన్నింటి విజయ్‌కుమార్, మద్దెల కార్తీక్, శ్రీసాయి, సాయికుమార్, కార్తికేయ, అవినాష్, రియాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

యేసు మార్గం అనుసరణీయం

హసన్‌పర్తి: యేసు మార్గం అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 65వ డివిజన్ చింతగట్టులోని మౌంట్ జియోన్ చర్చిలో క్రిస్మస్ సంబురాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుగులోతు దివ్యారాణి, మాజీ కార్పొరేటర్లు రాజునాయక్, డిన్నా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, పాస్టర్లు అశోక్‌పాల్, కాలింగ్‌స్టన్, వినోద్, శ్రద్ధక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

ఇటీవల పలు కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం పరామర్శించారు. శీలం కుమారస్వామి, సుదిన, జన్ను మొగిలి, మేకల యేసు రత్నం, చెన్నూరి అనసూర్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.

నేడు పైడిపల్లిలో క్రిస్మస్ సంబురాలు



వరంగల్: గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్‌లో పైడిపల్లి గ్రామంలోని యూదుల గెత్సెమనే ప్రార్థనా మందిరంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు డివిజన్ అధ్యక్షుడు బిషప్ జన్ను ఈర్మియ, ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి సుదర్శన్ తెలిపారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆయన స్వగృహంలో వేడుకలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రెజరర్ కొండపాక పీటర్ పాల్గొన్నారు.

అన్నప్రసాదాల వితరణ

హన్మకొండ కల్చరల్: సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరిదేవి దేవాలయంలో అయ్యప్పస్వామి భక్తులకు సోమవారం అన్నప్రసాదాల వితరణ చేశారు. ఉదయం నుంచి ఆలయ అర్చకుడు ఝెల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సుబ్రహ్మణ్య స్వామికి 60లీటర్ల ఆవుపాలతో అభిషేకం, ఫలార్చన చేశారు.

ధర్మపోరాట ఫలితమే శ్రీరామ మందిరం



మాట్లాడుతున్న శ్రీరామ్ ఉదయ్‌కుమార్

హన్మకొండ కల్చరల్: రాజకీయాలకు అతీతంగా రామభక్తులు చేసిన ధర్మపోరాట ఫలితమే శ్రీరామ మందిరమని, జనవరి 22న అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం, మూర్తుల ప్రాణప్రతిష్ఠ నిర్వహించడంపై వరంగల్ మహానగర్ రామ జన్మభూమి సహసంయోజక్ శ్రీరామ్ ఉదయ్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు సిద్ధులు, వేద పండితులతో పూజించిన శ్రీరాముడి పూజిత అక్షితలను వితరణ సందర్భంగా వరంగల్ ములుగురోడ్డులోని శ్రీరమా సత్యనారాయణస్వామి దేవాలయంలో వరంగల్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు న్యాలకొండ భాస్కరరావు, జిల్లా విభాగ్ సంఘటన కార్యదర్శి నందాల చంద్రబాబు, శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు కేశిరెడ్డి జైపాల్‌రెడ్డి, అయ్యప్ప శ్రీనివాస్, విక్రమ్‌రెడ్డి, రోహిత్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

హన్మకొండ అర్బన్: ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు జ్యోతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్లు పంపిణీ చేశారు. నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 9మంది దివ్యాంగులకు ఫౌండేషన్ సభ్యులు వీల్ చైర్లు, ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పీ.మల్లారెడ్డి, విజయపాల్‌రెడ్డి, అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు నవీన్‌రెడ్డి, కవితారెడ్డి, హెల్త్ అండ్ వెల్‌నెస్ అడ్వైజర్ డీ.జ్యోతిరెడ్డి, సభ్యులు సంగీతరెడ్డి, వాణిరెడ్డి, మయూరి, అనిల్, నరసింహ, సంతోష్, మనోహర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు గ్రీన్‌వుడ్ విద్యార్థులు

హసన్‌పర్తి: రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు హసన్‌పర్తిలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో పాఠశాలకు చెందిన ఇమ్మడి కారుణ్య, కలకోట అఖిలేష్, ఆకుల అక్షయ, తోట సాయి, రక్షిత పాల్గొని ప్రతిభ కనబరిచారు. మంగళవారం నుంచి మంచిర్యాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను గ్రీన్‌వుడ్ పాఠశాల డైరెక్టర్ భరద్వాజ్ నాయుడు, అకాడమిక్ ప్రిన్సిపాల్ వీవీవీ.నవీన్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ బొబ్బిలి వెంకట్‌రెడ్డి అభినందించారు.

లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



ఖిలా వరంగల్: తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (475) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు రేమిడి మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు వరంగల్ శంభునిపేట (రంగశాయిపేట) ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభాదేవి ఆధ్వర్యంలో మల్లారెడ్డికి అధ్యాపకులు సోమవారం పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నరేష్, ఎల్లస్వామి, వీరాంజన్, సుధాకర్, అనిల్, మహాలక్ష్మి, లక్ష్మి, రూపారాణి, మమత, అనిత, హాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సీపీని కలిసిన సీనియర్ సిటిజన్లు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను హనుమకొండ జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా వయో వృద్ధుల సమస్యలు పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అనసూరి చంద్రమౌళి, సభ్యులు వేల్పుల దేవచారి, రావుల కొలను రామమూర్తి, పగడాల సరళ, కంది వీరభద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు శుభాకాంక్షలు

హసన్‌పర్తి: ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి అభినందించారు.

మంత్రి సీతక్కకు అభినందన

హన్మకొండ అర్బన్: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు, సభ్యులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షుడు వెంకయ్య, హనుమకొండ జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సురేష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజేష్‌కుమార్, ములుగు జిల్లా కార్యదర్శి దామోదర స్వామి, కోశాధికారి సంతోష్, అస్నాల శ్రీనివాస్, రామచంద్రరావు పాల్గొన్నారు.

మంత్రి సురేఖకు శుభాకాంక్షలు

ఖిలా వరంగల్: రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొండా సురేఖను కాంగ్రెస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసి రాందేవ్, నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.